
www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 12 జులై 2023

5

తిరుపతి



అమాయకులను శిక్షించడం సమంజసమా?

కేంద్ర ఎన్నికల కమీషన్‌కు సిఐటియు సూటిప్రశ్న

ప్రజాశక్తి - తిరుపతి సిటి: ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకతవకలకు అసలైన కారకులను విడిచిపెట్టి బలహీనులపై చర్యలు తీసుకోవడం సమంజసం కాదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఓ ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ సమస్య తీవ్రతను గమనించలేదని, ఎవరో కొందరిపై చర్యలు తీసుకుంటే సరిపోతుందన్న ధోరణితో ఉందని విమర్శించారు. వాస్తవంగా మంచాల వీధి పోలింగ్ స్టేషన్ అధికారిణి దౌర్జన్య కారులను గట్టిగా ఎదుర్కొన్నారని, కొన్ని చోట్ల దౌర్జన్యాన్ని ఎదుర్కొన్న అధికారులని సస్పెండ్ చేయడం సమంజసం కాదని విమర్శించారు. పోలింగ్ స్టేషన్లో కూర్చుని అక్రమాలకు పాల్పడిన పోలీసు ఉన్నతాధికారులను విడిచిపెట్టి కానిస్టేబుల్ స్థాయి చిరుద్యోగులను సస్పెండ్ చేయటం న్యాయం కాదన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం పునరాలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు.



వాడివేడిగా అంగన్‌వాడీలు

- 36 గంటల మహాధర్నా సక్సెస్
- డిమాండ్లు పరిష్కరించాలని జేసీకి వినతి
- రాత్రంతా 'ఆటాపాటలతో' జాగారం
- దోమలు కుడుతున్నా మొక్కవోని దీక్ష
- సామూహిక వంటావార్పుతో సందడి
- చిత్తూరులో పోలీసుల హంగామా

'అంగన్‌వాడీలకు తెలంగాణా కన్నా అదనంగా వేతనాలు ఇస్తామని జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ అమలు చేయాలని, సుప్రీం తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ ఇవ్వాలి' అని డిమాండు చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్‌ల వద్ద చేపట్టిన 36 గంటల మహాధర్నా మంగళవారం సాయంత్రం విజయవంతంగా ముగిసింది. తిరుపతి, చిత్తూరు జిల్లాల నలుమూలల నుంచి విచ్చేసిన అంగన్‌వాడీలు మొక్కవోని దీక్షతో కలెక్టరేట్ ప్రాంగణంలోనే వంటావార్పు చేసి సామూహిక భోజనాలు చేసి ఐక్యతను చాటారు. సోమవారం రాత్రంతా దోమలు బీభత్సంగా కుడుతున్నా 'ఆటాపాట'లతో సందడి చేశారు. తామేమీ గొంతెమ్మ కోర్కెలు కాదని, ఇచ్చిన హామీలనే అమలు చేయమని కోరుతున్నామని, జగన్ ప్రభుత్వం తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం ఇచ్చేంత వరకూ 'మాట తప్పం...మడమ తిప్పం... తగ్గేదేలే..' అంటూ నినదించారు. డిమాండ్ల పరిష్కారానికి కృషి చేయాలని తిరుపతి జేసీకి వినతిపత్రం ఇచ్చి 36 గంటల మహాధర్నాను విజయవంతంగా ముగించారు. చిత్తూరులో రాస్తారోకో నిర్వహించడంతో పోలీసులు రంగంలోకి దిగి అరెస్టులకు పూనుకున్నారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఏదిఏమైనా తిరుపతి, చిత్తూరు కలెక్టరేట్ల వద్ద మహాధర్నా పోరాట స్ఫూర్తిని రగిలించింది. రెండో రోజు అంగన్‌వాడీలో యూనీఫాంతో నిరసన తెలిపారు.

హామీలు అమలయ్యేవరకు తగ్గేదెలే..!

తిరుపతి సిటి : తిరుపతి కలెక్టరేట్ వద్ద చేపట్టిన 36 గంటల మహాధర్నా మంగళవారం సాయంత్రం ముగిసింది. ఐసిడిఎస్ పరిరక్షణ కోసం, అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పెన్షన్, పిఎఫ్, ఇఎస్ఐ, గ్రాట్యూటి అమలు చేయాలని, ఇతర పెండింగ్ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పిలుపు మేరకు జూలై 10న కోర్కెల దినం సందర్భంగా 36 గంటల పాటు మహాధర్నా నిర్వహించేందుకు పూనుకున్న విషయం విదితమే. అందులో భాగంగా తిరుపతి జిల్లా వ్యాప్తంగా 13 ప్రాజెక్టుల ఆధ్వర్యంలో జిల్లా నలుమూల నుంచి వేలాది మంది అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మిని వర్కర్లు పెద్ద ఎత్తున జిల్లా కలెక్టరేట్‌కు తరలి వచ్చి, రాత్రంతా దోమలు కుడుతా ఉన్నా అక్కడే పడుకుని, కళాప్రదర్శనలతో జాగారం చేశారు. మధ్యాహ్నం వంటావార్పు అనంతరం జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళీ, ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు అవుతున్నా అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారం చేయలేదన్నారు. ఐసిడిఎస్ లక్ష్యానికి విరుద్ధంగా సెంటర్లు కుదించడానికి నూతన విద్యా విధానాన్ని తీసుకువచ్చిందన్నారు. సిఐటియు నిర్వహించిన అనేక పోరాటాల ఫలితంగా 2018లో అంగన్‌వాడీ వర్కర్లకు 1500, హెల్పర్లకు 750, మినీ వర్కర్లకు 1250 రూపాయలు పెంచుతున్నామని ప్రకటన చేసి, ఇంత వరకు అమలు చేయలేదని తెలిపారు. 2017 నుంచి టిఏ బిల్లులు ఇవ్వడం లేదని, 2022 ఏప్రిల్ 25న అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు దేశ వ్యాప్తంగా అంగన్‌వాడీ ఉద్యోగులకు 1972 చట్టం ప్రకారం గ్రాట్యూటికి అర్హులని తెలియజేసిందని గుర్తు చేశారు. కానీ ఇప్పటి వరకు ప్రభుత్వం గ్రాట్యూటి అమలు చేయడం లేదని, లబ్ధిదారులను కుదించేందుకు పోషణ్ ట్రాక్ యాప్‌ను తీసుకొచ్చిందని, ప్రయివేటీకరణ విధానంలో భాగంగా రకరకాల యాప్‌లు తెచ్చి పని భారం పెంచారని విమర్శించారు. అంగన్‌వాడీల గర్జన ముఖ్యమంత్రి జగన్‌ను గడగడలాడిస్తోందన్నారు. జగన్ ఏం విన్నారు, ఏం కన్నారు అని ప్రశ్నించారు. అంగన్‌వాడీలను రోడ్డుపైకి తీసుకొచ్చి దోమలు కుడుతున్నా రోడ్డుపక్కన పడుకోవాల్సిన దుస్థితి కల్పించారన్నారు. ఏపి అంగవాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పద్మనీల, వాణిశ్రీ మాట్లాడుతూ కేంద్రంలోని మోడి ప్రభుత్వం 2023-24 బడ్జెట్‌లో 26 లక్షల మంది అంగన్ వాడీ వర్కర్లు, హెల్పర్లతో పాటు కోటి మందికిపైగా ఉన్న స్కీం వర్కర్లకు ఎలాంటి ప్రయోజనం జరగలేదన్నారు. ఐసిడిఎస్‌కు నామమాత్రంగా అదనంగా 91 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారన్నారు. ఇది పెరిగిన ధరలకు ఏమాత్రం సరిపోదని తెలిపారు. గత 48 సంవత్సరాలుగా బాలింతలకు, గర్భిణీలకు, పిల్లలకు అనేక సేవలందిస్తున్న అంగన్‌వాడీలకు కనీస ఉద్యోగ భద్రత కల్పించలేదన్నారు. విజిట్ల పేరుతో అంగన్‌వాడీలను అవమానిస్తూ, వేధింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడించేందుకు వెనుకాడబోమని, గతంలో చంద్రబాబుకు పట్టిన గతే జగన్మోహన్‌రెడ్డికి పడుతుందని హెచ్చరించారు. అనంతరం సిఐటియు నాయకులతో కలిసి అంగన్‌వాడీలు జిల్లా జాయింట్ కలెక్టర్ బాలాజీని కలిసి తమ సమస్యలను వినతిపత్రం రూపంలో అందజేశారు. దీనిపై స్పందించిన జేసి అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ప్రజాసంఘాల నాయకులు అంగేరి పుల్లయ్య, జి.బాలసుబ్రమణ్యం, ఆర్.లక్ష్మీ, వేణు, సాయిలక్ష్మీ, జయంతి, జయచంద్ర, సుబ్రమణ్యం, నరేంద్ర, మునిరాజా, నాగరాజు, గుర్రవయ్య, రమేష్, బుజ్జమ్మ, అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు ప్రసాదరావు, వాణిశ్రీ, హైమావతి, 13 ప్రాజెక్టుల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జెసికి వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీలు

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు : సిఐటియు

ప్రజాశక్తి -చిత్తూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలపై చూపుతున్న నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేకంగా 36 గంటల పాటు చేపట్టిన నిరసన దీక్ష విజయవంతమైంది. మంగళవారం దీక్ష ముగింపు సందర్భంగా అంగన్వాడీలు వేలూరు నేషనల్ హైవేను దిగ్బంధించారు. ఈ సందర్భంగా పోలీసులు అంగన్వాడీలను హెచ్చరిక చేస్తూ రోడ్డు ఖాళీ చేయాలని బెదిరింపులకు పాల్పడ్డారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకూ తాము కదిలేది లేదని భీష్మించుకున్నారు. ఇంతలో టూ టౌన్ సీఐ సంఘటన స్థలానికి చేరుకొని సిఐటియు నాయకులు వాడ గంగరాజు, సురేంద్ర, గిరిధర గుప్తాలను అరెస్టు చేయడానికి సిద్ధమయ్యారు. తీవ్రంగా ప్రతిఘటన ఉద్యమకారుల నుంచి ఎదురుకావడంతో చేసేదేమీ లేక వదిలేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని ప్రభుత్వాలను హెచ్చరించారు. ఒకవేళ అణచడానికి ప్రయత్నిస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందన్నారు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణా ప్రభుత్వం కంటే అదనంగా వేతనాలు ఇవ్వాలని, సుప్రీం తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లబ్దిదారులకు ఇచ్చే ఆహారం పురుగులు పట్టి ఉందని, నాణ్యతగా ఇవ్వాలన్నారు. రిటైర్ అయిన వెంటనే బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రతి పోరాటాన్నీ విజయవంతం చేయాలని కోరారు. రెండో రోజు అంగన్‌వాడీల పోరాటానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఓబుల్‌రాజు, మెడికల్ షాప్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, మహిళాసంఘం జిల్లా కార్యదర్శి భువనేశ్వరి, గ్రామ పంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటరామయ్య మద్దతు ప్రకటించారు. ఈ సమావేశంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు షకీల, ప్రమీల, సరళ, కస్తూరి, శ్యామల, అనిత, పద్మ, సుజని, విజయ, పంచవర్ణ పాల్గొన్నారు.




చిత్తూరులో..

చందమామతో ఒక మాట చెప్పాలి...!

చంద్రయాన్-3 ప్రయోగంలో స్వల్పమార్పులు

ప్రజాశక్తి-సూళ్లూరుపేట

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చంద్రయాన్-3లో కొన్ని మార్పులు చేసింది. ఈనెల14న ఎల్విఎం-3 - ఎం4 రాకెట్ ద్వారా చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికి రెండు జాబిల్లి యాత్రలు ముగిశాయి. అవి సాంకేతికంగా ఫెయిల్యూర్ అయినప్పటికీ పరిశోధనలో విజయం సాధించాయి. ఈసారి చంద్రయాన్-3 సాంకేతికంగానూ సక్సెస్ సాధించాలన్న లక్ష్యంతో ఇస్రో శాస్త్రవేత్తలు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఈ చంద్రయాన్ ను రూపొందించారు.



గతంలో జరిగిన జాబిల్లి యాత్రలను ఒక్కసారి పరిశీలిస్తే... 2008 అక్టోబర్ 22న పిఎస్ఎల్వి సి-11 రాకెట్ ద్వారా చంద్రయాన్-1 ప్రయోగించారు. 1380 కిలోల బరువు ఉన్న ఈ ఉపగ్రహం అదే ఏడాది నవంబర్ 14న చంద్రునిపై దిగి పరిశోధనలు చేయాల్సి ఉంది. అప్పట్లో ఈ ఉపగ్రహంలో ఆర్బిటర్ తో పాటు మూన్ ఇంపాక్ట్ ప్రోబోను అమర్చి పంపించారు. 312 రోజుల తర్వాత చంద్రయాన్-1తో భూ కేంద్రాలకు సంబంధాలు తెగిపోయాయి. అయితే అప్పటి ప్రయోగం 95శాతం సక్సెస్ అయినట్లు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఇక చంద్రయాన్-2 ఉపగ్రహాన్ని 2019 జూలై 22న జిఎస్ఎల్వి -మార్క్3 రాకెట్ ద్వారా ప్రయోగించారు. అయితే వాస్తవానికి ఈ ప్రయోగం జూలై 14న జరపాల్సి ఉన్నప్పటికీ ఆఖరి క్షణంలో సాంకేతిక కారణాలతో నిలిచిపోయింది. ఎట్టకేలకు జరిగిన ప్రయోగం పాక్షిక విజయాన్ని సాధించింది. చంద్రయాన్-2 లో 2379 కిలోల ఆర్బిటర్, 1471 కిలోల లాండర్, 27 కిలోల రోవర్లను ఉపయోగించారు. అయితే విక్రం పేరుతో నిర్మించిన లాండర్ చంద్రునిపై సాఫ్ట్ ల్యాండింగ్ జరగక పోవడంతో అందులోని ప్రజ్ఞాన్ రోవర్ తో పాటు నిరుపయోగమైంది. ఆర్బిటర్ మాత్రం చాలా కాలం చంద్రుని చుట్టూ తిరిగి తన పరిశోధనలు అందించింది. అప్పట్లో ఇస్రో శాస్త్రవేత్తలు 98 శాతం ఈ ప్రయోగం విజయవంతమైనట్లు స్పష్టం చేశారు. ప్రస్తుతం చంద్ర యాన్-3 లో ఆర్బిటర్ ను ప్రవేశపెట్టలేదు. కేవలం లాండర్, రోవర్ లను ఈ ప్రయోగంలో చేర్చారు. 3900 కిలోల బరువు ఉన్న లాండర్, రోవర్, ఇతర ఉపకరణాలను ఎల్విఎం3- ఎం4 భారీ రాకెట్ మోసుకెళ్ళనుంది. ఈ రాకెట్ ప్రయోగానికి 2023 జూలై 14న ముహూర్తం కుదిరింది. ఈ ప్రయోగాన్ని పూర్తిగా విజయవంతం చేసి అమెరికా, రష్యా,చైనాలకు ఏమాత్రం తాము తీసుపోమని ప్రపంచానికి ప్రకటించాలని ఇస్రో శాస్త్రవేత్తలు కషి చేస్తున్నారు. భారత ప్రభుత్వం 615 కోట్ల రూపాయలను ఇందుకోసం వెచ్చించింది. చంద్రుని దక్షిణ ధృవంపై లాండర్, రోవర్ లు క్షేమంగా, అత్యంత భద్రంగా, సాఫ్ట్ లాండింగ్ అయితే ఒక మూన్ డే లో జాబిల్లిపై పరిశోధనలు చేసి ప్రపంచ అంతరిక్ష శాస్త్రవేత్తలకు అందించాల్సి ఉంది.

నాగరికతకు చిహ్నాలు రహదారులు



ప్రజాశక్తి- తిరుపతి టౌన్

ఏనగరమైనా అభివృద్ధి జరగాలంటే ముఖ్యంగా రహదారులు అవసరమని, నాగరికతకు చిహ్నాలు నూతన రహదారుల నిర్మాణమని తిరుపతి ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ ప్రాతినిధ్యం వహిస్తున్న 14వ డివిజన్లోని శ్రీనివాస కల్యాణ మండపాల పక్కనున్న నూతన సిసి రోడ్డును ఎంఎల్ఎతో పాటు మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనీల్‌రెడ్డి, జాషువా, రెడ్డివారి ప్రభాకర్‌రెడ్డి, గోవింద్‌రెడ్డి, ఎస్ఇ మోహన్ పాల్గొన్నారు.

వైసిపికి రోజులు దగ్గరపడ్డాయ్ : టిడిపి



తిరుపతి టౌన్ : వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని టిడిపి తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జి సుగుణమ్మ అన్నారు. టిడిపి యువనేత నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర రెండువేల కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా తిరుపతిలో సంఘీభావం ప్రకటించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద మిషన్ రాయలసీమపై చర్చా కార్యక్రమం జరిగింది. సుగుణమ్మ మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రజలు విసిగిపోయారని, ప్రజలకు రక్షణ కరువయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహయాదవ్, దంపూరి భాస్కర్‌యాదవ్, మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్‌వర్మ, కార్పొరేటర్ ఆర్‌సి మునిక్రిష్ణ పాల్గొన్నారు.

12న శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయ వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం 18వ వ్యవస్థాపక దినోత్సవం జూలై 12వ తేదీ బుధవారం జరుగనుంది. వేద విశ్వవిద్యాలయ పరిపాలన భవనంలో ఈ వేడుకలు జరుగనున్నాయి . కార్యక్రమంలో భాగంగా ఉదయం 6 గంటల నుండి వైఖానసఆగమ, పౌరోహిత్య అధ్యాపకులచే నవగ్రహ మఖసహిత మహాసుదర్శన పారమార్థిక యాగము, వేద, శాస్త్ర అధ్యాపక, విద్యార్థులచే వేద, శాస్త్ర పారాయణలు జరుగుతాయి. ఉదయం 8-30 గంటలకు ఉప కులపతి ఆచార్య రాణి సదాశివ మూర్తి అధ్యక్షతన సభా కార్యక్రమము జరుగనుంది. టీటీడీ ఈవో శ్రీ ఏ.వి. ధర్మారెడ్డి, జేఈవో సదాభార్గవి పాల్గొంటారు. ఈ సందర్భముగా విశ్వవిద్యాలయ ప్రచురణ విభాగం ముద్రించిన విశ్వవిద్యాలయ త్రైమాసిక న్యూస్ లెటర్, డాక్టర్ ముళ్ళపూడి జయ సీతారామశాస్త్రి సంకలనం చేసిన హరివంశం రెండవ భాగం, బ్రహ్మసూత్ర భాష్యం నీలకంఠ వ్యాఖ్యాసహితం పుస్తకాలను ఆవిష్కరిస్తారు.

కేంద్ర మంత్రి పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు: జెసి

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ఈ నెల 12,13 తేదీల్లో రెండు రోజుల పాటు తిరుపతి జిల్లాలో పర్యటించనున్నారని, ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టాలని జేసి డి కె బాలజి అన్నారు. మంగళవారం మద్యాహ్నం కలెక్టరేట్ లో కేంద్ర మంత్రి పర్యటనపై జిల్లా అధికారులతో జెసి సమీక్ష నిర్వహించి పలుసూచనలు చేసారు. ఈ నెల 12 న సాయంత్రం 4.15 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని 4.45 గంటలకు కొత్త పాలెం వద్ద గల జాతీయ రహదారి వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. రాత్రి 7.15 గంటలకు స్థానిక తాజ్ హోటల్ వద్ద ఎలక్ట్రికల్ బస్సు రిట్రో ఫిట్టేడ్ పరిశీలించి ప్రారంభిస్తారు. రాత్రి తిరుమలలో బస చేసి ఈ నెల 13 న ఉదయం తిరుమల శ్రీవారి తోమాల సేవలో పాల్గొంటారు. ఉదయం 10.15 గంటలకు తిరుచానూరు శ్రీ పద్మవారి అమ్మవారి దర్శించుకొని 11.10 గంటలకు ఎస్.వి యూనివర్సిటీ స్టేడియం లో జాతీయ రహదారులను జాతికి అంకితం చేయయున్న కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మ 12.45 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని హెలికాప్టర్ లో అన్నమయ్య జిల్లా నక్కల దిన్నె వద్ద గల స్వాస్థ్య హాస్పిటల్ ప్రారంభించి తిరిగి రేణిగుంట విమానాశ్రయం చేరుకొని సాయంత్రం 4.45 గంటలకు నాగపూర్ తిరుగు ప్రయాణం కానున్నారని వివరించారు. బుధవారం ఎయిర్ పోర్ట్ వద్ద, జాతీయ రహదారి వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని, గురువారం ఎస్.వి.యునివర్సిటీ స్టేడియం వద్ద జరిగే బహిరంగ సభ వద్ద విధులు కేటాయించిన అధికారులు ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టాలని అన్నారు. ఈ సమీక్షలో డి ఆర్ ఓ కోదండరామి రెడ్డి, అడిషనల్ ఎస్ పి వెంకట్రావు, నగరపాలక కమిషనర్ హరిత , జాతీయ రహదారుల పి.డి.లు. వెంకటేశ్వర్లు , దేవేష్ గోయల్ , కార్తిక్ , ఆర్డిఒ కనక నరసా రెడ్డి , రామారావు , జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దండి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్ : మహిళా సంఘాల సభ్యులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని పిడి డిఆర్‌డిఏ ఏడి జ్యోతి పేర్కొన్నారు. మహిళా సంఘ సభ్యుల్ని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడానికి రాష్ట్రస్థాయిలో సెర్ప్ సంస్థ ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాల నుంచి బ్యాంకు నుంచి విరివిగా రుణాలు అందజేయడం కోసం జిల్లా స్థాయిలో బ్యాంకు కోఆర్డినేటర్స్, జిల్లా అధికారులతో సమావేశం జరిగింది. తిరుపతి జిల్లాలో మంగళవారం ఈ ఏడాది డిఆర్డిఏ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి బ్యాంకులలో పెండింగ్ లో ఉన్న పీఎం ఈజీపి ,పీఎం ఎఫ్ఎంఈ, పి ఎం ఎం ఎస్ వై, ముద్ర ఇతర లోన్లకు సంబంధించి పెండింగ్ లో వున్నదరఖాస్తులు గురించి చర్చించి ఈ వారంలో లోన్లు మంజూరు చేయవలసిందిగా పిడి డిఆర్డిఏ ఏడి జ్యోతి కోరారు.

వైద్యాధికారి వేధింపులు భరించలేం

- ఎఎన్ఎం, ఆశాల మూకుమ్మడి నిరసన
- ఆత్మహత్యాయత్నంపై ఆర్డీవో విచారణ
- 24 గంటల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ




ప్రజాశక్తి - గూడూరు: గూడూరు మున్సిపల్ పరిధిలోని చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్‌గా విధులు నిర్వహిస్తున్న షాలీషా వైద్యాధికారి ప్రసూన వేధింపులు భరించలేక సోమవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. దీంతో మంగళవారం చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద పిహెచ్‌సి పరిధిలోని అన్ని క్లస్టర్ల సిబ్బంది, అసోసియేషన్ నాయకుల ఆధ్వర్యంలో వైద్యాధికారి వేధింపులు భరించలేం అంటూ ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న గూడూరు ఆర్డీవో కిరణ్‌కుమార్, డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ సి.హనుమంతరావు ధర్నా వద్దకు చేరుకుని జరిగిన ఘటనపై వ్యక్తిగతంగా సిబ్బందిని విచారించారు. సిబ్బంది స్పందిస్తూ వైద్యాధికారి వేధింపులు భరించలేమని, మానసికంగా బాధపెడుతున్నారని మొరపెట్టుకున్నారు. విచారణ అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదని, ఏదైనా సమస్య ఉంటే ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదులను కలెక్టర్‌కు తెలియజేసి 24 గంటల్లో చర్యలు తీసుకునేలా చూస్తానని ఆర్డీవో హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన విరమించారు. డిప్యూటీ డిఎంహెచ్ఒ స్పందిస్తూ వైద్యాధికారిణి సెలవుపై వెళ్లాలని ఆదేశించారు.



మాజీ ఎమ్మెల్యే చెంచురెడ్డికి ఎస్సీవీ పరామర్శ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు తాటిపర్తి చెంచెరెడ్డిని మంగళవారం మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ నేత ఎస్సీవీనాయుడు పరామర్శించారు. తాటిపర్తి చెంచురెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఎస్సీవీనాయుడు తన అనుచరులతో కలసి శ్రీకాళహస్తి పట్టణంలోని చెంచురెడ్డి ఇంటికి వెళ్లారు. ఆయన ఆరోగ్య పరిస్థితులు గురించి ఆరా తీశారు. ఆయన వెంట ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు నారాయణ యాదవ్, టీడీపీ నేత గోగినేని భాస్కరనాయుడు, సుదర్శన్ నాయుడు, నాదమునిరెడ్డి, రాజేంద్ర తదితరుతలు పాల్గొన్నారు.



ఐఐటి, ఐసర్‌లకు నిరంతర విద్యుత్ : ఎస్ఈ కృష్ణారెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి



ఏర్పేడు మండల పరిధిలో గల ఐఐటీ, ఐసర్ విద్యా సంస్థలకు నిరంతర విద్యుత్ సరఫరా చేయనున్నట్లు తిరుపతి ఆపరేషన్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీరు కష్ణారెడ్డి చెప్పారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఏర్పేడు మండల కేంద్రం సమీపంలోని ఐఐటీ, ఐఎస్ఈఆర్ విద్యా సంస్థల్లో విద్యుత్ లైన్లను పరిశీలించారు. ఆయన ట్రాన్స్ కో, డిస్కం అధికారులకు తగు సూచనలు చేశారు. ప్రధానంగా విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్త కుండా ప్రత్యేక లైను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులకు సంబంధించిన పిర్యాదులను 1912 కు ఫోను చేసి పరిష్కరించు కోవాలని కోరారు. కాలిన ట్రాన్సఫార్మర్లను 24 గంటల్లో మార్చుతున్నట్లు తెలిపారు. సేవాలోపం కలిగితే సంబందిత అధికారి నుంచి తగిన రుసుమును వసూలు చేసి చెల్లించనున్నట్లు తెలిపారు. ఈఈ వాసు రెడ్డి, కన్స్ట్రక్షన్ డిప్యూటీ ఈఈ భాస్కర్ నాయుడు పాల్గొన్నారు

ఘనంగా బొజ్జల బృందమ్మ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి



మాజీ మంత్రి బొజ్జల గోపాలకష్ణారెడ్డి సతీమణి బొజ్జల బందమ్మ జన్మదిన వేడుకలు మంగళవారం శ్రీకాళహస్తిలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఎన్టీఆర్ భవన్ లో టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అదేవిధంగా ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్నదానం చేశారు. ఇక కొత్తపేట కార్గిల్ సెంటర్ వినాయక గుడి వద్ద టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, గుర్రప్ప శెట్టి, వజ్రం కిషోర్ ఆధ్వర్యంలో 101 టెంకాయలు కొట్టి బందమ్మ ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు. శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో తెలుగు మహిళ మల్లీశ్వరమ్మ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంచిపెట్టారు.

యోగిమల్లవరంలో ఉచితంగా ట్యూషన్లు



ప్రజాశక్తి-తిరుచానూరు: యోగిమల్లవరంలో భగత్‌సింగ్ ఉచిత ట్యూషన్‌లో విద్యార్థులకు ఉచితంగా విద్యాబోధన ఉంటుందని.. ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయచంద్ర అన్నారు. డీవైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో తిరుచానూరు సమీపంలోని యోగిమల్లవరంలో మునేశ్వరస్వామి గుడి వద్ద ఉచితంగా ట్యూషన్లు ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 14 నుంచి సాయంత్రం 6 నుంచి రాత్రి 8.30 గంటల వరకు మూడో తరగతి నుంచి పదో తరగతి వరకు ఉచితంగా ట్యూషన్లు చెప్పనున్నట్లు మంగళవారం కరపత్రాలు ఆవిష్కరించారు. అలాగే స్పోకన్ ఇంగ్లిష్, అందమైన చేతిరాతపై శిక్షణ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.సుమన్, ఐద్వా జిల్లా కార్యదర్శి డాక్టర్ సాయి లక్ష్మి, పాల్గొన్నారు.

చేతి వృత్తులపై దృష్టి సారించాలి



ప్రజాశక్తి-రేణిగుంట: రాస్ పొదుపు సంఘాల సభ్యులకు కుటుంబాల అభివృద్ధి.. అప్పు వినియోగంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు రాష్ట్రీయ సేవా సమితి పొదుపు సంఘాల సంచాల కులు నాగరాజు తెలిపారు. మంగళవారం రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇందిరా నగర్ కరకంబాడీలోని రాస్ కార్యాలయంలో అప్పు వినియోగంపై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా చేరిన సభ్యులకు పొదుపు సంఘాల పద్ధతులు.. కట్టుబాట్లు.. ఉమ్మడి బాధ్యత విధివిధానాలపై సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాస్ కె.వి.కె సీనియర్ శాస్త్రవేత్త హెడ్ డాక్టర్ శ్రీనివాసులు, వెటర్నరీ డాక్టర్ అనూష, ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటేష్ సిబ్బంది గౌతమి, ఇందుమతి, జ్యోతి, నాగమణి, స్వాతి, శంకరయ్య పాల్గొన్నారు.

నేదురుమల్లి విగ్రహ ఏర్పాటుకు సన్నాహాలు

ప్రజాశక్తి-వెంకటగిరి: దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి విగ్రహ ఏర్పాటుకు సన్నాహాలు మొదలవడంతో ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వెంకటగిరిలోని త్రిభువని సెంటర్ ప్రాంతంలోని మీసేవా కేంద్రం ఎదురుగా ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు 14వ వార్డు కౌన్సిలర్ ఆరి శంకరయ్య తెలిపారు. వెంకటగిరి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన నేతకు విగ్రహం లేకపోవడంతో తానే కౌన్సిల్ సమావేశంలో లేవనెత్తి అంజెండాలో ఆయన విగ్రహాన్ని పెట్టాలని కోరినట్లు పేర్కొన్నారు. 9 ఏళ్ల నుంచి విగ్రహాన్ని ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు ఎంతో ఆవేదన వ్యక్తం చేశారన్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి విగ్రహ ఏర్పాటుకు సన్నాహాలు చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.

తహశీల్దారుకు జూలియన్‌రాజు సన్మానం



ప్రజాశక్తి-రేణిగుంట: నూతన తహశీల్దారుగా బదిలీపై వచ్చిన ఉదయ్ సంతోష్‌ను మంగళవారం ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్‌రాజు మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు. తమ సంస్థ సేవా కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని కోరారు.

గంగమ్మ సేవలో బియ్యపు పవిత్రారెడ్డి



ప్రజాశక్తి-రేణిగుంట: రేణిగుంట వివేకానంద కాలనీలోని గంగమ్మ తల్లిని మండల వైసీపీ ఇన్‌ఛార్జి బియ్యపు పవిత్రారెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. గంగజాతరలో ఆమె పాల్గొని అమ్మవారికి పూజలు చేపట్టారు. ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, సీనియర్ నాయకులు జువ్వల దయాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుజాత, కో-ఆప్షన్ మెంబర్ సుభాన్ రాజ, సర్పంచ్ నగేషం, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, వార్డ్ మెంబర్ రమణ, సీపీఐ సెల్వరాజ్, సరోజమ్మ, వార్డ్ మెంబర్లు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అభయ క్షేత్రంలో బొజ్జల బృందమ్మ జన్మదిన వేడుకలు



ప్రజాశక్తి-రేణిగుంట: మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి, శ్రీకాళహస్తి టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి తల్లి బొజ్జల బందమ్మ జన్మదిన వేడుకలను రేణిగుంట టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం అభయ క్షేత్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రేణిగుంట పట్టణ అధ్యక్షులు మహబూబ్ బాషా, క్లస్టర్ ఇన్‌ఛార్జి పుష్పనాథం, యూనిట్ ఇన్‌చార్జిలు కానన్ రెడ్డి, రవి, మురళీ, రమణ, ఈనాడు నాగేశ్వరరావు, మణి, దినేష్, గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

'చెత్త' కార్యాలయాలు..!

● ప్రభుత్వ ఆఫీసుల్లోనూ అపరిశుభ్రత ●బురదమయం రోడ్లపైనే రాకపోకలు●భరించలేని దుర్వాసనతో ప్రజల ఇక్కట్లు ●తరచూ దర్శనమిస్తున్న విషపురుగులు ● పట్టించుకోని అధికారులు



ప్రజాశక్తి-బాలాయపల్లి

అధికారులు విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ కార్యాలయాల్లో దుర్వాసన.. చెత్తాచెదారంతో దర్శనమిస్తుండటం దారుణంగా మారింది. అధికారులు రోజూ విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ కార్యాలయాల్లోనే అపరిశుభ్రత నెలకొని ఉండటం.. దీంతో అధికారులు.. సిబ్బంది ఇబ్బందులు పడుతుండటంతో పాటు విషపురుగులు వస్తుండటంతో భయాందోళనకు గరవుతున్నారు. కార్యాలయం చుట్టుపక్కలా చెత్తాచెదారంతో పాటు కార్యాలయంలోనూ అదే పరిస్థితి నెలకొంటోంది. అయినా అధికారులు మాత్రం తమకెందుకులే అన్న నిర్లక్ష్య ధోరణిలో ఉండిపోతున్నారు. వివిధ సమస్యలపై మండల కేంద్రంలోని కార్యాలయానికి వస్తున్న ప్రజలు కాలినడకన పోయేందుకు భయపడుతున్నారు. బాలాయపల్లి మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనం, ఉపాధి హామీ పథకం, పాత ఎంపీడీవో కార్యాలయం ప్రాగణంలో అరణ్యంలా తలపిస్తున్నాయి. ఎంపీడీవో కార్యాలయానికి సిమెంట్ రోడ్డు వేసినా మట్టి రోడ్డును తలపిస్తోంది. చిన్నపాటి వర్షం వచ్చినా మట్టిరోడ్డు, తేలికపాటి వర్షాలకే బురదమయమైపోతున్నాయి. తహశీల్దారు కార్యాలయం రోడ్డు బురదమయం అయినా పట్టించుకోకుండా చోద్యంచూస్తు న్నారు.

చెత్తవాహనాలు ఎక్కడా?


కేంద్ర ప్రభుత్వం చెత్త తీసుకువెళ్లేందుకు వాహనంతోపాటు గ్రీన్ అంబాసిడర్లను నియమించింది. ఊరులో వీధుల్లోని సేవలకు మాత్రమే పరిమితమై పోయారు. ప్రధానంగా కంపచెట్ల కొమ్మలతో రోడ్డు సైతం కనబడని రీతిలో చెత్తాచెదారాలతో ఉంటోంది. నడిచి వెళ్లేందుకు సైతం భయపడుతున్నారు. చెత్త ఎందుకు తొలగించలేదని మండల పరిషత్ అధికారులు అడిగిన దాఖలాలు లేవు.

విష పురుగులకు నిలయం



స్త్రీ శక్తి భవనం, తహశీల్దారు కార్యాలయాల్లో విషపురుగులు దర్శనమిస్తున్నాయి. దళిత వాడలో ఇళ్లచుట్టూ ముళ్ల కంప చెట్లు ఉండటంతో రాత్రి పూట విషపురుగులు సంచరిస్తూ భయాందోళనకు గురిచేస్తున్నాయని విధులకు హాజరవుతున్న అధికారులు.. సిబ్బందే చెబుతున్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన 'వైఎస్సార్ స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం సైతం అమలవుతున్న దాఖలాలే కనిపించడం లేదు. కనీసం పెద్ద పెద్ద వ్యర్థాల కుప్పలు జనావాసాల మధ్య ఉండటంతో అనారోగ్యం బారిన పడుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులైనా ప్రత్యేక దృష్టిని సారించి చర్యలు తీసుకోవాల్సి ఉంది.

భక్తులకు ఉచిత ప్రసాదాలు అందించండి



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఉచిత ప్రసాదాలు అందజేయాలనిత భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప విజ్ఞప్తి చేశారు. ఆయన మంగళవారం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులును కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దక్షిణ కైలాసంగా విరాజిల్లుతున్నటువంటి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయానికి నిత్యం వేల సంఖ్యలో సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారన్నారు. వీరికి తిరుమల తరహాలో ఉచిత ప్రసాదాల పంపిణీ చేయడంతో భక్తులు సంతృప్తి చెందుతారని ఆయన అభిప్రాయపడ్డారు. ఇంత ప్రసిద్ధిగాంచిన ఆలయంలో స్వామి అమ్మవార్ల దర్శనార్థం విచ్చేసిన భక్తులకు కనీసం ఉచితంగా ప్రసాదం పంపిణీ చేయక పోవడం బాధాకరమన్నారు. ఇకనైనా తగు నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. ఇందుకు అంజూరు శ్రీనివాసులు సానుకూలంగా స్పందించారు. మండలి సమావేశంలో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఘనంగా ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ 72వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం శ్రీకాళహస్తిలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎంప్లాయిస్ యూనియన్ పతాకం ఆవిష్కరించారు. కేకును కట్ చేసి సంఘ నేతలు, సభ్యులకు పంచి పెట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ... కార్మికుల శ్రమతోనే ఏ సంస్థ అయినా మనుగడ సాగిస్తుందన్నారు. ఎంప్లాయిస్ యూనియన్ ఎల్లవేళలా కార్మికుల కోసం పనిచేస్తుందన్నారు. ఈ యూనియన్‌కు తాము సంపూర్ణ అండదండలు అందిస్తామన్నారు. ఇక ఇటీవల మతి చెందిన ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎన్ వి ఎస్ బాబుకు సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి పసుపులేటి శ్రీనివాసకుమార్, నరసింహులు, సీవీ బేబీమాధవ, రోశయ్య, జీపీఎస్ ఆచారి, చంద్ర, గంగాధరం, రాజ్‌కుమార్, సెల్వ, ఉదయ, ఆర్ఎస్ఎస్ రెడ్డి, సుబ్బయ్య, మురళి, బాలాజీ, కాటయ్య, వెంకటేశ్వరులు తదితరులు పాల్గొన్నారు.

నిజ నిర్ధారణ కమిటీ పరిశీలన

ప్రజాశక్తి-వెంకటగిరి: బంగారుపేట ప్రాథమికోన్నత పాఠశాలలో ఇటీవల చోటు చేసుకున్న సంఘటనల నేపథ్యంలో పట్టణంలోని విద్యా రంగ ప్రముఖులు, న్యాయవాదులతో వాస్తవ పరిశీలన కమిటీ మంగళవారం ఆ పాఠశాల ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను, స్థానికులను కలిసి విచారణ చేపట్టారు. కమిటీలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ కామేశ్వర ప్రసాద్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, ఉపాధ్యాయ సీనియర్ నాయకులు రాధాకృష్ణారెడ్డి, స్త్రీ విముక్తి సంఘటన రాష్ట్ర కమిటీ సభ్యులు కె. అజిత, మహిళా న్యాయవాదులు కృష్ణప్రియ, అనుపమ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో అందరికీ ప్రభుత్వ పథకాలు



తిరుపతి డెస్కు : తిరుపతి జిల్లాలోని పిచ్చాటూరు మండలం కారూరు గ్రామంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆధ్వర్యంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. అలాగే గూడూరులోని సొసైటీ, సత్రపు వీధి సచివాలయాల్లో ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు, చిట్టమూరులో ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్, తిరుచానూరులో ఎమ్మెల్యే అభ్యర్థి మోహిత్‌రెడ్డి, బుచ్చినాయుడుకండ్రిగలో కోనేటి ఆదిమూలం, ఓజిలి మండలంలో ప్రత్యేకాధికారి సుమన్ , పుత్తూరు మండలంలోని నేసనూరులో మంత్రి ఆర్‌కే రోజా సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి, సత్యవేడు మండలంలోని సత్యవేడు, కాలమనాయుడుపేట, పీవీపురం గ్రామాల్లో ఎమ్మెల్యే ఆదిమూలం, వెంకటగిరి, మంగళం, కేవీబీపురం మండలంలో మండల కన్వీనర్ గవర్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలకు పరిష్కారం చూపడంతో పాటు లబ్ధిదారులకు 11 రకాల ధ్రువపత్రాలను అందించారు. కార్యక్రమాల్లో అన్ని మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు, నాయకులు పాల్గొన్నారు.

జనాభా విద్యపై అవగాహన అవసరం



ప్రజాశక్తి - క్యాంపస్ : జనాభా విద్య పై విద్యార్థులతో పాటు పరిశోధకులు ప్రజలందరికీ అవగాహన అవశ్యకమని తిరుపతి జిల్లా సెట్విన్ సీఈవో డాక్టర్ మురళీకృష్ణ రెడ్డి పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని జనాభా అధ్యయన విభాగంలో ప్రపంచ జనాభా దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. సెట్విన్ సీఈవో డాక్టర్ వి. మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రపంచ జనాభాలో మన దేశం రెండవ స్థానంలో ఉండేదని ప్రస్తుతం మొదటి స్థానానికి మన దేశం చేరుకున్నదని, ఈ విధంగా జనాభా విస్ఫోటనం జరిగితే రాబోవు రోజుల్లో దాని ప్రతిఫలం తీవ్రంగా ఉంటుందన్నారు. పద్మావతి ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ పాపులేషన్ విభాగాధిపతి సుజాతమ్మ మాట్లాడుతూ జనాభా పెరుగుతుండడానికి స్త్రీ పురుషులు ఇద్దరూ కారణమేనని అమ్మాయిలు పుడితే వివక్షత చూపకూడదని అమ్మాయిలు ప్రతి పనిలో పోటీ పడుతున్నారని తెలిపారు. జనాభా విద్య విభాగం అధిపతి ప్రొఫెసర్ టి. చంద్రశేఖరయ్య మాట్లాడుతూ యువత జనాభా తగ్గుతుండటం వల్ల అభివృద్ధి సరిగా జరగడంలేదని జపాన్ వంటి దేశాల్లో వృద్ధాప్య జనాభా పెరిగిపోతుందన్నారు. విశ్రాంత బ్యాంకు మేనేజర్ ప్రసాద్, పాపులేషన్ విభాగంలోని ఒప్పంద అధ్యాపకులు కెవి.సునీల్ కుమార్, రీనా, డి. కోదండరామిరెడ్డి, శివప్ప, పార్థసారథి, ఆఫీసు సిబ్బంది సౌభాగ్యవతి, సుబ్బయ్య, శ్రీహరి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగ: బుచ్చినాయుడుకండ్రిగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జనాభా పెరుగుదల-నియంత్రణపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారులు మాధవి, దివాకర్, ఎంఈవో రవీంద్రనాథ్, ప్రధానోపా ధ్యాయులు బుజ్జి బాబు, సీహెచ్‌వో వెంకటేశులు, సేవ్ ది చిల్డ్రన్ అసిస్టెంట్ మేనేజర్ బాలాజీ కోఆర్డినేటర్ హేమంత్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రెడ్డెప్ప, హరి కళాజాత బందం, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

పిచ్చాటూరు: జనాభా పెరుగుదలతో భవిష్యత్‌లో ఆందోళనకర పరిస్థితులు ఏర్పడుతాయని వైద్యాధికారి గాయత్రి అన్నారు. పిచ్చాటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ హమీద్, సామాజిక ఆరోగ్య అధికారి శివయ్య, ఆరోగ్య పర్యవేక్షకులు శాంతి, నాగరాజు, వెంకట లక్ష్మమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఎన్.ఎస్.ఎస్ యూనిట్లు 3, 7, 11, డీన్ స్టూడెంట్ అఫైర్స్ సంయుక్త ఆధ్వర్యంలో వర్సిటీ సావేరి సెమినార్ హాలులో వరల్డ్ పాపులేషన్ డే నిర్వహించారు. వర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్. భారతి మాట్లాడుతూ మహిళలు, బాలికలకు సమాన అవకాశాలు ఉన్నప్పుడు మాత్రమే వారు తమ కుటుంబాల, సమాజ, ఆర్థిక వ్యవస్థల అభ్యున్నతికి మరింతగా తోడ్పడగలరని.. ఆరోగ్యవంతమైన సమ సమాజ స్థాపన సులభతరం అవుతుందని అభిప్రాయపడ్డారు. అధిక జనాభాతో సహజ వనరుల కొరత ఏర్పడటంతో పాటు, జీవన ప్రమాణాలను ప్రభావితం చేస్తుందని అభిప్రాయపడ్డారు. స్టూడెంట్ అఫైర్స్ డీన్ ప్రొఫెసర్ శారద అధ్యక్షత వహించగా, స్కూల్ ఆఫ్ సోషల్ సైన్స్ డీన్ , ప్రొఫెసర్ అనురాధ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ విద్యావతి, ప్రొఫెసర్ కాత్యాయని, ఈ కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ నీరజ, డాక్టర్ మాధవి, డాక్టర్ పద్మావతి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా వర్సిటీలో ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ



ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని సావేరి అతిథి గృహంలో తిరుపతి జిల్లాలోని 34 మండలాలకు సంబంధించిన 6 వేల మంది ఉపాధ్యాయులకు రెండు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు డీఈవో వి. శేఖర్ పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈనెల 1 నుంచి 16వ తేదీ వరకు 9 ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయులకు బోధనా పద్ధతులు పాఠ్య ప్రణాళికలు బోధించే విధానం బైజూస్, ట్యాబ్ లో వంటి కంటెంట్లను ఉపయోగించి ఏ విధంగా బోధించాలో ఆ బోధన విధానాలను గురించి శిక్షణ ఇస్తామన్నారు. మహిళా వర్సిటీ ఉపకులపతి ఆచార్య భారతి మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయులు శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని, ఈ శిక్షణలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి ఆనంద్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

వాలంటీర్లపై పవన్ వ్యాఖ్యలు అర్థ రహితం



ప్రజాశక్తి-గూడూరు టౌన్: మహిళా వాలంటరీలపై జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అతి తక్కువ గౌరవ వేతనంతో వాలంటరీలు ప్రజలకు ఎంతో సేవలు అందిస్తున్నారని గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ రావు వెల్లడించారు. గూడూరు పట్టణంలోని సొసైటీలో ఉన్న ఎమ్మెల్యే వరప్రసాద్ రావు నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వాలంటీర్లు విశేష సేవలు అందిస్తున్నారని.. వారిపై నసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు సరికాదన్నారు. సమావేశంలో నాయకులు బత్తిని విజయ్ కుమార్, బొమ్మిడి శ్రీనివాసులు, యారం మంజుల , గోవర్ధన్, శ్రీనివాసులు రెడ్డి, అజీజ్, నరసయ్య, మురరళీ తదితరులు పాల్గొన్నారు.

వరదయ్యపాలెం: సేవాభావంతో పనిచేస్తున్న వాలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలని వాలంటీర్లు డిమాండ్ చేశారు. తమపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కారణంగా మంగళవారం మండలంలోని వాలంటీర్లు నిరసన తెలిపారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుండి పోలీస్ స్టేషన్ వరకు దిష్టిబొమ్మను శవయాత్రగా తీసుకొచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో దిష్టిబొమ్మను దహనం చేశారు.

సత్యవేడు: జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై గ్రామ వాలంటీర్లలో ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకుంటున్నాయి. ఎక్కడికి అక్కడే నిరసనలకు దిగుతున్నారు. ఇందులో భాగంగానే మంగళవారం సత్యవేడు మండలం కాలమనాయుడుపేట సచివాలయ ప్రాంగణంలో గ్రామ వాలంటీర్లు ఆందోళనకు దిగారు.

పుత్తూరు టౌన్: జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వాలంటీర్లపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని పుత్తూరులో మంగళవారం మండలంలోని వాలంటీర్లు ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో లత, జ్యోతి, రమ్య, ప్రదీప్, ధనంజయులు, కౌసల్య, స్వర్ణ, బాలాజీ, అంజయ్య, కల్పన తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలను శాస్త్రీయ పద్ధతుల్లో పెంచాలి



ప్రజాశక్తి-వెంకటగిరి: వెంకటగిరి మండలం పెరియవరం కృషి విజ్ఞాన కేంద్రంలో గొర్రెలు, మేకలను శాస్త్రీయ పద్ధతుల్లో పెంచడంపై రైతులకు మంగళవారం కృషి విజ్ఞాన కేంద్రం డాక్టర్ గోవిందరాజులు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏడీ డాక్టర్ స్వామిబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత రైతులు మేకలను, గొర్రెలను పెంచుకోవడంతో అధిక లాభాలను పొందవచ్చని.. వాటికి సరైన దాణా పెట్టడం, రోగాలు రాకుండా ముందు జాగ్రత్తగా పాటించడం రైతులు విధిగా పాటించాల్సిన మెలకువలన్నారు. కార్యక్రమంలో కె.వి.కె శాశ్వత డాక్టర్ నాగార్జున రెడ్డి, జంగాలపల్లి పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్, రైతులు పాల్గొన్నారు.

గూడూరులో టీడీపీ ర్యాలీ



ప్రజాశక్తి -గూడూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగలం పాదయాత్ర 2 వేల కి.మీ పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయం నుండి నాయకులు కార్యకర్తలతో కలసి సంఘీబావ ర్యాలీ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ యువనాయకుడు నారా లోకేష్ బాబు అలుపెరగకుండా పాదయాత్రలో ముందుకు సాగుతున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లు రాజు, మద్దాలి సర్వోత్తమ రెడ్డి, గణపర్తి కిషోర్ నాయుడు, జిల్లా అధికారం ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, మహిళలు మట్టం శ్రావణి రెడ్డి, సుబ్బమ్మ, శైలజ, సుప్రజ, మైనారిటీ నాయకులు జలీల్ అహ్మద్, అబ్దుల్ రహీమ్, యువత సునీల్, సందీప్, దయాకర్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE PUTTUR
I.A. No. 252 / 2023, I.A. No. 253 / 2023
I.A. No. 254 / 2023, O.S. NO. 189 / 2015

BETWEEN:
Pasam Munirathnam ..... Petitioner/Plaintiff
And
B. Raghavaiah (died) and others .....Respondents/ Defendants

NOTICE TO RESPONDENT No.7 TO 9 AND 11 TO 14

To
1. A. Hari-R7, S/o Late A. Srinivasulu,
2. A. Muneiah - R8, S/o Late A. Srinivasulu, Mahalakhmipuram Village, Puttur Mandal, Tirupati District.
3. A. Krishnaiah -R9, S/o Late A. Srinivasulu, R7 and 9 are residing at Cherlopalli Village & Post, Puttur Mandal, Tirupati District.
4. G. Mahalakshmi - R11, W/o G. Subbaramaiah, Beside temple, Srikalahasti,Tirupati District.
5. G. Saraswathi-R12, W/o G. Munikrishnaiah, Near court buildings, Srikalahasti, Tirupati District.
6. O. Parvathi -R13,W/o O. Chengaiah, OPP. R.T.C. Bus stand, Naidupeta, Tirupati District.
7. A. Munendra - R14, S/o Late. A. Ravi, Mahalakshmipuram Village, Puttur Mandal, Tirupati District.

Sirs,
Please take notice that the petitioner filed the above I.As. against you and others to bring the legal heir/ legal representatives of deceased 2nd defendant in the above suit. The said I.As. are posted to 25.07.2023 for your appearance. If you have got any objections you may appear on 25-07-2023 at 10.30 A.M. either in person or through your counsel and file your objections. In the event of your failure, the matter will be decided exparte.
Hg Date : 25.07.2023.

Sri. K. Purushotham, M.A., B.L.,
Advocate, Puttur.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : GUDUR
O.S. No. 69 / 2022

Thalluri Venkata Ramana Prasad. ..... Plaintiff
Vs
1. Bandi guravamma
2. Bandi Vamsee. .....Defendants

NOTICE

To
1. Bandi Guravamma W/o Late Mallikarjuna
2. Bandi Vamsee, S/o Late Mallikarjuna
Both are residents of Chedimala Village, Chillakur Mandal, Tirupati D.T.

Both of you are here by directed to appear before this Honourable Court on 04-08-2023 at 10.30 A.M. to give your answer either in person or through your pleader. Failing which ex-party orders would follow.

A. SUBRAMANYAM, B.Sc., B.L., ADVOCATE, GUDUR.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : GUDUR
O.S. No. 509 / 2022

Union Bank of India, Gudur Represented by its Branch Manager, ... Plaintiff
Vs
Vinnamala Subbamma .....Defendant

NOTICE

To
Vinnamala Subbamma, W/o Venkata Subba Reddy, Kondagunta Village, Gudur Mandal, Tirupati D.T

You are here by directed to appear before this Honourable Court on 18-07-2023 at 10.30 A.M. to give your answer either in person or through your pleader.Failing which ex-party order would follow.

A. SUBRAMANYAM, B.Sc., B.L., ADVOCATE, GUDUR.

మహారాజశ్రీ తిరుపతి అడిషినల్ సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 88/2021

కె.జ్ఞానశేఖర్ ...వాది
V/s
చింతకాయల రామచంద్ర & ఇద్దరు ...ప్రతివాదులు

Suit Summons to the Defendants No.1 & 2

డి1) చింతకాయల రామచంద్ర తండ్రి సి.రంగయ్య
డి2) చింతకాయల శ్రీదేవి భర్త చింతకాయల రామచంద్ర, ఇరువురి నివాసం, డి.నెం.1-6, జయనగర్ కాలనీ, సాయినగర్ పంచాయితీ, తిరుపతి రూరల్ మండలం, తిరుపతి జిల్లా.

పై దావాను వాదికి 15.06.2021 తేదిన సదరు 1, 2 ప్రతివాదులు వ్రాసి ఇచ్చిన అగ్రిమెంట్ (అప్పు పత్రము) ప్రకారము దావా షెడ్యూలును రిజిష్టర్ రెగ్యులర్ సేల్‌డీడ్ కొరకు వేసియున్నారు. సదరు దావా నందు 1,2 ప్రతివాదులు అయిన నీ యొక్క అభ్యంతరములు తెలుపుకొనుటకు 16.07.2023కి పై కోర్టు వారు వాయిదా వేసియున్నారు. సదరు తేదిన ఉదయం 10.30 గంటలకు ప్రతివాదులైన మీరు నేరులోగాని లేక వకీలు ద్వారా అయిననూ హాజరై మీగల అక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షముగా తీర్మాణించబడును.

వాయిదా తేది. 16.07.2023
ఐ.సి.ఎస్.రెడ్డి, వాది తరపు న్యాయవాది
తిరుపతి. సెల్: 9246999809

మహారాజశ్రీ తిరుపతి అడిషినల్ సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో
ఐ.ఎ.నెం.161/2021, ఓ.ఎస్.నెం.88/2021

కె.జ్ఞానశేఖర్ ...పిటీషనర్/వాది
V/s
చింతకాయల రామచంద్ర & ఇద్దరు ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

Notice to Respondent No.1 & 2

R1) చింతకాయల రామచంద్ర తండ్రి సి.రంగయ్య
R2) చింతకాయల శ్రీదేవి భర్త చింతకాయల రామచంద్ర, ఇరువురి నివాసం, డి.నెం.1-6, జయనగర్ కాలనీ, సాయినగర్ పంచాయితీ, తిరుపతి రూరల్ మండలం, తిరుపతి జిల్లా.

పై దావాను 15.06.2001 తేది 1, 2 ప్రతివాదులు వ్రాసి ఇచ్చిన అగ్రిమెంట్ (అప్పు పత్రము) ప్రకారము దావా షెడ్యూలును రిజిష్టర్ రెగ్యులర్ సేల్‌డీడ్ కొరకు వాది వేసియున్నారు. సదరు దావా పెండింగ్‌లో ఉండగా సదరు దావా షెడ్యూలును 1,2 రెస్పాండెంట్స్ పరాధీనము చేయకుండా ఉండుటకు గాను ఐ.ఎ.నెం.161/2021 అను ఇంజంక్షన్ పిటీషన్ వేసియున్నారు. సదరు పిటీషన్ నందు 1,2 రెస్పాండెంట్స్ అయిన మీరు తేది. 16.07.2023న పై కోర్టుకు ఉదయం 10.30 గం॥లకు నేరులో నైననూ వకీలు ద్వారా అయిననూ హాజరై నీ యొక్క అభ్యంతరములు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది. 16.07.2023
ఐ.సి.ఎస్.రెడ్డి, వాది తరపు న్యాయవాది
తిరుపతి. సెల్: 9246999809

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE : NAGARI
O.S.NO. 72 /2021

BETWEEN:
K. Munaswamy ......Pliantiff
AND:-
M. Somu @ Somasundharam ......Defendant

SUMMONS AND NOTICE TO DEFENDANT

To
M. Somu @ Somasundharam,
S/o Late. Sriramulu Reddy,
D. No. 20-40, Kavammagudi Street,
Old pet. chandragiri town & Mandal,
Tirupati Dist.
Sir

Please take summons and notice that the plaitiff filed the above suit against you for recovery of the amount basing on the pronote dated: 12-07-2018 executed by you and also I.A.No. 191 /2021 for attachment before judgment in respect of the petition schedule property. The said suit and I.A. was posted to 17-07-2023 for your appearance in the above suit and I.A. If you have got any objections you may appear on 17-07-2023 at 10.30A.M. either in person or through your counsel and file your objections. In the event of your failure, the matter will be decided exparte.
Hg Date; 17-07-2023

Sri K. Purushotham, M.A., B.L.,
Advocate for Plaintiff, Puttur.